TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 60 | 22, మంగళవారం ,సెప్టెంబర్, 2026 | వెల: 02 | పేజీలు:04

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం: కేసీఆర్ కుటుంబ ఆస్తులపై కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు



- ధర్మసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం
- ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్న కడియం శ్రీహరి
- కల్వకుంట్ల కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్న

రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?: రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై

కేటీఆర్ ఫైర్...



ఎండిపోతున్న పంటలకు నీళ్లివ్వాలని కోరిన రైతులను అరెస్ట్ చేశారన్న కేటీఆర్

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం
- బీఆర్ఎస్ నేతలను అక్రమంగా నిర్బంధించారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డిది రాక్షస మనస్తత్వమంటూ తీవ్ర విమర్శ

ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన రైతులను, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి, బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, వందలాది మంది రైతులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు.

కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి...

- కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు చేశారన్న జూపల్లి
- వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపాటు
- జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన



గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు.

...మిగతా 2 లో...

సెన్సెక్స్ 564 పాయింట్లు జంప్ 23,400 దాటిన నిఫ్టీ.. మార్కెట్‌లో మళ్లీ జోష్



మార్కెట్‌కు ఊతమిచ్చిన చమురు ధరల తగ్గుదల

లాభపడ్డ ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్

తగ్గిన మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు

రాణించిన ఎఫ్ఎంసీజీ, ఫార్మా షేర్లు

95.81 వద్ద బలపడిన రూపాయి

రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్...

శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

- రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన
- ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి
- గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలో స్పష్టతనిచ్చిన ప్రభుత్వం
- నెల రోజుల్లో అన్నిచోట్లా పనులు మొదలని ప్రకటన



విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు

- పార్టీ ఫిరాయింపుల కేసులో దానంను అనర్హుడిగా ప్రకటించిన హైకోర్టు
- హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన దానం
- దానం పిటిషన్ ను బుధవారం విచారించనున్న సుప్రీంకోర్టు



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను పదవి నుంచి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన సంచలన తీర్పుపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ ప్రక్రియ ప్రారంభమైంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌లోని ధర్మాసనం ఎదుట దానం నాగేందర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఈ అంశాన్ని ప్రస్తావించగా, ఈ పిటిషన్‌ను బుధవారం (సెప్టెంబర్ 23) విచారించనున్నట్లు ధర్మాసనం వెల్లడి ంచింది.

...మిగతా 2 లో...

లండన్ కాదు.. కోయంబత్తూరు, మధురైకి వెళ్లండి: సీఎం విజయ్‌కు

అన్నామలై సూచన...



- తమిళనాడు సీఎం విజయ్ లండన్ పర్యటనపై అన్నామలై విమర్శలు
- బ్రిటన్‌ను చచ్చిపోయిన ఆర్థిక వ్యవస్థగా అభివర్ణించిన అన్నామలై
- విదేశాల బదులు రాష్ట్రంలోని పారిశ్రామిక నగరాల్లో పర్యటించాలని సూచన
- భారత్ కంటే యూకే ఆర్థిక వ్యవస్థ బలమైనదని వ్యాఖ్య
- స్థానిక వ్యాపారులకు పన్ను మినహాయింపులు ఇవ్వాలని ప్రభుత్వానికి హితవు

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ఇటీవల లండన్‌లో పర్యటించడంపై రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై తీవ్ర విమర్శలు చేశారు. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)ను 'చచ్చిపోయిన ఆర్థిక వ్యవస్థ'గా అభివర్ణించిన ఆయన, విదేశాల నుంచి కాకుండా రాష్ట్రం నుంచే పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. మధురైలో మీడియాతో మాట్లాడిన అన్నామలై.. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు 4.1 ట్రిలియన్ డాలర్లు కాగా, యూకే ఆర్థిక వ్యవస్థ కేవలం 3.4 ట్రిలియన్ డాలర్లు మాత్రమేనని గుర్తుచేశారు. కేవలం 1 శాతం వృద్ధి రేటుతో నెమ్మదిగా సాగుతున్నాలైన కోయంబత్తూరు, మధురై, తూత్తుకుడి వంటి ప్రాంతాల్లో పర్యటించాలని అన్నామలై సలహా ఇచ్చారు. ...మిగతా 2 లో...

TGTEL/26/A5513
వార్తదీపిక

దానం నాగేందర్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

హైకోర్టు తీర్పు వల్ల ఖైరతాబాద్ స్థానం ఖాళీగా మారి ఉపఎన్నిక నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున, హైకోర్టు ఉత్తర్వులపై వెంటనే స్టే విధించాలని దానం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టులో వాదనలు వినిపించనున్నారు.గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించిన దానం నాగేందర్... ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఒక పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరఫున పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన పాత ఆదేశాలను పక్కనపెట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించడంతో ఈ వివాదం ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం మెట్లు ఎక్కింది.

ఎండాకాలం బూచి చూపి రైతులకు నీళ్లివ్వరా?: కాంగ్రెస్ సర్కార్‌పై డీకే అరుణ ధ్వజం

మొదటిపేజీ తరువాయి

పాలమూరు జిల్లాలోని జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి నీటి కోసం రైతాంగం అల్లాడుతుంటే, రాబోయే ఎండాకాలాన్ని బూచిగా చూపి కాలువలకు నీటిని నిలిపివేయడం ఏమాత్రం సమంజసం కాదని మండిపడ్డారు. జూరాల జలాశయంలో ప్రస్తుతం సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, కృష్ణా నదికి ఇంకా వరద వచ్చే అవకాశం కూడా ఉందని స్పష్టం చేశారు.ఒకవేళ వేసవిలో తాగునీటి ఎద్దడి వచ్చినా, ఎగువన కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కాబట్టి అక్కడి నుంచి నీటిని తెప్పించుకునేందుకు చొరవ చూపవచ్చని డీకే అరుణ సూచించారు. జూరాల డ్యాం రోడ్డు, కలెక్టరేట్ ఎదుట రైతులు చేపట్టిన ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని, రైతుల పోరాటానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. నీటి కొరత తీవ్రతను వివరిస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించారు. సాగు చేసిన పంటలు చేతికందేలా కాలువలకు నీరు విడుదల చేయాలని కోరడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని రైతులు కూడా పొదుపుగా వాడుకోవాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం: కేసీఆర్ కుటుంబ ఆస్తులపై కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా ప్రారంభించారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ప్రతినిధులను శాలువాలతో సన్మానించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రజాక్షేత్రంలో ఉంటూ రేవంత్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యేలా పట్టుదలతో పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. 'కొత్త, పాత' వ్యత్యాసాలు వీడి, కేవలం పార్టీ పేరు చెప్పుకుని తిరిగే సంస్కృతికి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గడిచిన 12 ఏళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క జాతీయ సంస్థనుగానీ, రూ.1000 కోట్ల ప్రాజెక్టునుగానీ మంజూరు చేయకుండా కుల, మత రాజకీయాలతో చిచ్చు పెడుతోందని ఆరోపించారు. మరోవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటూ, 2014 ఎన్నికల అఫిడవిట్‌లో ఒక్క ఎకరం భూమి కూడా లేదని చూపించిన కల్వకుంట్ల కుటుంబానికి పదేళ్ల పాలన తర్వాత నేడు వందల ఎకరాలు, ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. 2014కి ముందు ఉన్న ఆస్తులు, ప్రస్తుతం ఉన్న సంపదపై తెలంగాణ ప్రజలకు కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలని కడియం శ్రీహరి సవాల్ విసిరారు.

కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి...

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు.రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఈ నీటి ఎద్దడిని నివారించేందుకు 15 టీఎంసీల గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూ సరఫరా వ్యవస్థను కాపాడుతోందని వెల్లడించారు. ఎల్ నినో కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి రూ.20 వేల కోట్ల నిధులు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో విఫలమైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు కేవలం శవాలపై పేలాలు ఏరుకునే రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

యూట్యూబర్ నందన దంపతులపై ప్రజావాణిలో ఫిర్యాదు

యూట్యూబర్ నందన దంపతులపై ప్రజావాణిలో బాధితుల ఫిర్యాదు

యూకేలో ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపణ

ఒక్కొక్కరి నుంచి రూ.25 లక్షల నుంచి రూ.95 లక్షల వరకు వసూలు

నకిలీ పత్రాలతో వీసాలు ఇప్పించారని బాధితుల ఆవేదన

విషయాన్ని డీజీపీ, ఈడీ దృష్టికి తీసుకెళతామని అధికారుల హామీ

యూకేలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి నిరుద్యోగుల నుంచి భారీగా నగదు వసూలు చేసి మోసగించినట్లు యూట్యూబర్ నందన, ఆమె భర్త మధుకర్‌లపై ఆరోపణలు రావడం తెలిసిందే. ఈ మేరకు బాధితులు సోమవారం ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు.

బాధితుల కథనం ప్రకారం..

యూకే ప్రభుత్వం తమ కన్సల్టెన్సీకి ఉద్యోగులు నియామక ప్రక్రియ కోసం అనుమతులు మంజూరు చేసిందని నందన, మధుకర్ దంపతులు నమ్మబలికారు. ప్రధానంగా స్టూడెంట్, విజిటర్ వీసాలపై యూకేకు వెళ్లి, వీసా గడువు ముగియనున్న వారిని లక్ష్యంగా చేసుకుని వర్క్ వీసాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం ఒక్కొక్కరి నుంచి రూ. 25 లక్షల నుంచి రూ. 95 లక్షల వరకు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపించారు. అయితే, సదరు కన్సల్టెన్సీ సమర్పించిన పత్రాలు నకిలీవని తేలడంతో యూకే ప్రభుత్వం తమపై కఠిన చర్యలు తీసుకుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల్లో తెలంగాణలోని వికారాబాద్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నారని వారు వివరించారు.సోమవారం బేగంపేటలోని జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌లో బాధితులు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్‌పర్సన్, ప్రజావాణి ఇన్‌చార్జ్ గద్వాల విజయలక్ష్మి, రాష్ట్ర నోడల్ ఆఫీసర్ విద్యాసాగర్, ఎన్నారై సలహా కమిటీ ఛైర్మన్ డాక్టర్ వినోద్ కుమార్‌లను కలిసి తమ సమస్యను విన్నవించారు. వారి నుంచి ఫిర్యాదును స్వీకరించిన అధికారులు, ఈ ఉదంతాన్ని రాష్ట్ర డీజీపీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దృష్టికి తీసుకెళ్లి, పూర్తిస్థాయి దర్యాప్తునకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

బంగాళాఖాతంలో రేపటికి వాయుగుండం.. ఏపీలో 4 రోజులు భారీ వర్షాలు

బంగాళాఖాతంలో అల్పపీడనం, రేపటికి వాయుగుండంగా బలపడే అవకాశం

రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

పలు కోస్తాంధ్ర జిల్లాలకు విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచన

లోతట్టు ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ప్రస్తుతం కేంద్రీకృతమై ఉన్న అల్పపీడనం మంగళవారానికి వాయుగుండంగా బలపడనుందని, దీని ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచికొడతాయని స్పష్టం చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.విపత్తుల నిర్వహణ సంస్థ అంచనాల ప్రకారం, మంగళవారం (సెప్టెంబర్ 22) నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరగనుంది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన కోస్తాంధ్ర జిల్లాల్లో మోస్తరు వర్షాలు, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడతాయని తెలిపింది.బుధవారం (సెప్టెంబర్ 23) నాటికి వర్షాల ప్రభావం మరింత పెరగనుంది. అల్లూరి, పోలవరం, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. గురు, శుక్రవారాల్లో సైతం కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు.. ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని వివరించింది.ఈ నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. అందువల్ల మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వేటకు వెళ్లరాదని స్పష్టంగా సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు, నదీ పరివాహక ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. ప్రజలు ఎప్పటికప్పుడు అధికారిక ప్రకటనలను గమనిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

బేగంపేటలో భారీ చోరీ.. 81 తులాల బంగారం, నగదు అపహరణ

81 తులాల బంగారం, రూ.14.75 లక్షల నగదు అపహరణ

ఇంట్లో పనిచేసే సిబ్బందిపైనే అనుమానం

ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు

హైదరాబాద్‌లోని బేగంపేటలో భారీ చోరీ చోటుచేసుకుంది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమానగర్‌లో నివసిస్తున్న శ్రీనాథ్ నాయుడు అనే వ్యక్తి ఇంట్లో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురయ్యాయి. ఇంట్లో భద్రపరిచిన 81 తులాల బంగారం, రూ.14.75 లక్షల నగదు కనిపించకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే, శ్రీనాథ్ నాయుడు కుటుంబ సభ్యులు తమ ఇంట్లోని అల్మారాలో దాచిన నగదు, నగలు మాయమైనట్లు ఆలస్యంగా గుర్తించారు. వెంటనే పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తమ ఇంట్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీసులకు అందజేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీనాథ్ నాయుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా ముగ్గురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ చోరీకి పాల్పడింది వారేనా లేక ఇతర వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

కేంద్రంపై శశిథరూర్ ఫైర్...

మొదటిపేజీ తరువాయి

ఈ అంశంపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు 'ఎక్స్' వేదికగా శశిథరూర్ ఒక విజ్ఞప్తి చేశారు. అధికారుల నిర్ణయాన్ని పక్కనపెట్టి, సదరు చిత్రాలకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఇటువంటి చర్యల వల్ల అంతర్జాతీయ స్థాయిలో సృజనాత్మక కళాకారులు, చిత్రనిర్మాతల దృష్టిలో భారత ప్రతిష్ఠ మసకబారుతుందని ఆయన హెచ్చరించారు.తిరువనంతపురంలో సెప్టెంబర్ 25 నుంచి 30 వరకు ఈ ఫెస్టివల్ జరగనుంది. నిర్వాహకులైన కేరళ రాష్ట్ర చలనచిత్ర అకాడమీ మొత్తం 347 చిత్రాలను పరిశీలన కోసం పంపగా, కేంద్రం 31 చిత్రాలకు మినహాయింపును నిలిపివేసింది. వీటిలో రాజకీయ అసమ్మతి, కుల వివక్ష, గాజా సంక్షోభం, ఇరాన్ నిరసనలు వంటి అంశాల నేపథ్యంగా రూపొందించిన చిత్రాలు ఉన్నాయి. తిరస్కరించిన వాటిలో అట్టప్పాడి గిరిజనుల జీవితంపై తీసిన 'గ్లోబ్' అనే మలయాళ చిత్రం కూడా ఉండటం గమనార్హం.కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం చలనచిత్ర ఉత్సవాల నిర్వహణ స్వేచ్ఛను హరించడమేనని కేరళ సాంస్కృతిక శాఖ మంత్రి పి.సి. విష్ణునాథ్ విమర్శించారు. మరోవైపు, చలనచిత్ర అకాడమీ ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కేంద్రాన్ని అభ్యర్థించింది. ఇప్పటికే జ్యూరీ సభ్యులు, చిత్రనిర్మాతలు ప్రయాణ ఏర్పాట్లు చేసుకున్నారని, స్క్రీనింగ్ ఫీజులు కూడా చెల్లించామని అకాడమీ స్పష్టం చేసింది. ఈ ఆకస్మిక నిర్ణయం వల్ల ఫెస్టివల్ షెడ్యూల్ అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

లండన్ కాదు.. కోయంబత్తూరు, మధురైకి వెళ్లండి: సీఎం విజయ్‌కు అన్నామలై సూచన...

మొదటిపేజీ తరువాయి

స్థానిక వ్యాపారవేత్తలతో సమావేశమై, వారి వ్యాపార విస్తరణకు పన్ను మినహాయింపులు వంటి ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. అలాగే, దేశంలోని ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి ప్రధాన నగరాల నుంచి కూడా పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.సీఎం విజయ్ ఆరు రోజుల యూకే పర్యటన ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.15,000 కోట్ల పెట్టుబడులు, 10,000కు పైగా ఉద్యోగాలు లభించాయని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అన్నామలై ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి పనిచేయడానికి కొంత సమయం ఇవ్వాలని చెబుతూనే, స్థానిక పరిశ్రమల అభివృద్ధిపై ఎక్కువ దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు.

రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్...

మొదటిపేజీ తరువాయి

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేవరకు ఈ పథకం దశలవారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. నగరానికి దూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తే, తమ ప్రభుత్వం అత్యంత విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహవసతి కల్పిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కేవలం పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.విచారణలో అనర్హులుగా తేలిన ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన వారికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తామని, బేస్‌మెంట్ పూర్తి చేసిన ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. అయితే, ఇళ్లు మంజూరై ఉండి, ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేస్తామని, ఆ స్థానంలో అర్హులైన ఇతరులకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?: రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై

కేటీఆర్ ఫైర్...

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ అరెస్టులకు పాల్పడుతున్నారని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస మనస్తత్వానికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు.జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకోవడానికి ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు ప్రయత్నించిన రైతులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతులు ప్రాజెక్టు వద్దకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీగా పోలీసులను మోహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలను, రైతులను వెంటనే విడుదల చేసి, జూరాల ఆయకట్టుకు తక్షణమే సాగునీరు అందించాలని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

బాలుడు అదృశ్యం..!

జిన్నారం, సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ :



బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖాజీపల్లి జీఎంఆర్ కాలనీకి చెందిన (10) ఏళ్ల బాలుడు అన్మోల్ అదృశ్యమయ్యాడు. సోమవారం బాలుడి తల్లి రింకు దేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఐ సుధీర్ కుమార్ వివరాల ప్రకారం తల్లి పనికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలుడు బయటకు వెళ్లినట్లు తెలిపారు. బాలుడు మానసికంగా అస్థిరంగా ఉన్నాడని, గతంలోనూ రెండుసార్లు ఇంటి నుంచి వెళ్లి తిరిగి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈసారి కూడా తిరిగి వస్తాడని భావించినప్పటికీ, గత ఎనిమిది రోజులుగా ఆచూకీ లభించలేదు. బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో గాలించిన ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. బాలుడి వివరాలు: అన్మోల్, వయస్సు (10) ఏళ్లు. అదృశ్యమైన సమయంలో తెల్లటి చొక్కా, షార్ట్ ధరించి ఉన్నాడు. చివరిసారిగా జీఎంఆర్ కాలనీ, ఖాజీపల్లిలో కనిపించాడు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే ఐడీఏ బొల్లారం పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సిఐ కోరారు.

ఘనంగా ఆరోగ్య మిత్ర సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్

తాండూర్, సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ :

ఆరోగ్యవంతమైన సమ సమాజ స్థాపన కై 2000 లో ప్రారంభించబడిన ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ అభినందనీయమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రారంభించి 25 వసంతాలు అవుతున్న సందర్భంగా చేపట్టబోయే సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ సంబంధిత బ్రోచర్స్, కరపత్రాల ను సోమవారం నాడు తాండూరు రైల్వే స్టేషన్ ఆవరణలో ఆరోగ్య మిత్రసంస్థ తాండూరు ప్రతినిధి రఘునందన్ తో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో గత 25 సంవత్సరాలుగా విద్యా, వైద్యం ఆరోగ్యం ఉ స్వావలంబన తదితర అంశాలపై నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సేవలు అభినందనీయమని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక వనరులు లేకపోయినా, మడమ తిప్పకుండా నిరంతరం సేవా కార్యక్రమాలు చేయడం సంస్థ నిబద్ధత కు కారణమని, సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ సందర్భంగా ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ సాధారణ కార్యక్రమాలకు వినూత్నంగా 25 వసంతాలను పురస్కరించుకొని 25 జిల్లాల్లో కార్యక్రమాలు, 25 నెలలపాటు కార్యక్రమాలు, 25 రకాల కార్యక్రమాలు, 25 సంస్థలతో కలిసి పని చేస్తూ 25 మందికి అవార్డులు సంస్థ పక్షాన అందజేయ నున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సిల్వర్ జూబ్లీ సందర్భంగా చేపట్టబోయే కార్యక్రమాల బ్రోచర్ ఉ కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం సంస్థ తాండూరు ప్రతినిధి రఘునందన్ మాట్లాడుతూ త్వరలోనే తాండూరు ప్రాంతంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ పక్షాన భారీ సేవా కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు వలుపదాసు భద్రయ్య, సాక్షి వెంకట్, సయ్యద్ మహబూబ్ అలీ, సిస్టర్ సెలీనా తదితరులు పాల్గొన్నారు.



శ్రావణమాస భజనసమాప్తి

తాండూర్ సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ నగరేశ్వర దేవాలయంలో శ్రావణమాసం నెలరోజులు భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించి, సోమవారం భజన ముగింపు సందర్భంగా నగరేశ్వర దేవాలయంలో ఉదయం నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించి, పార్వతీ పరమేశ్వరుల పల్లకి సేవ ఊరేగింపు అంగరంగ వైభవంగా భక్తులచే నామస్మరణ సంకీర్తనలు ఆలయంలో సందడి నెలకొంది. అనంతరం భక్తులకు మహా ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఆలంపల్లి శ్రీనివాస్,ల ప్రధాన కార్యదర్శి జొన్నల వినోద్ కుమార్ కోశాధికారి డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఆలయంలో శ్రావణమాస భజన నిర్వహించి, ముగింపు కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున భక్తులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులందరికీ అభినందనలు తెలిపారు.



ప్రజావాణి దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి

ప్రతి వినతిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సత్వర చర్యలు తీసుకోవాలి

అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు

సంగారెడ్డి, సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ ప్రతినిధి):

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు వేగవంతంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్లు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు లు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.కార్యక్రమానికి హాజరైన అర్జీదారుల సమస్యలను ఆలకిస్తూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా ప్రతి ఫిర్యాదుకు సత్వర పరిష్కారం అందించాలని తెలిపారు .ప్రజావాణిలో మొత్తం 79 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో సంగారెడ్డి డివిజన్‌కు 20, నారాయణఖేడ్ డివిజన్‌కు 2, జహీరాబాద్ డివిజన్‌కు 2, కలెక్టరేట్‌కు 55 దరఖాస్తులు అందగా, అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని వెల్లడించారు. ప్రజావాణిలో ప్రధానంగా రెవిన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, ఎంప్లాయిమెంట్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథ గ్రిడ్, యూత్ వెల్ఫేర్, కోపరేటివ్, లేబర్,



అగ్రికల్చర్, విద్య, వైద్య ఆరోగ్య శాఖ, డి ఆర్ డి ఓ, సర్వే ల్యాండ్ రికార్డ్స్, పోలీస్, ట్రైబల్ వెల్ఫేర్, మహిళా ,శిశు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఈ ఈ పి ఆర్, ఎక్సైజ్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజలు పాల్గొన్నారు.

కలంతోనే కాదు.. రక్తంతోనూ ప్రాణరక్షణ.

సంగారెడ్డి, సెప్టెంబర్ 22, వార్త దీపిక న్యూస్ :

టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు యాదగిరి జన్మదినం సందర్భంగా బృహత్తర సేవా సంకల్పంఈ నెల 22న జిల్లా కేంద్రమైన ఐబీలో భారీ రక్తదాన శిబిరం మంగళవారం ?ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని, ప్రాణదాతలుగా నిలవాలని టీయూడబ్ల్యూజ్జ (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు బంగారు యాదగిరి అన్నారు. మన బలం.. మన కలం.. మన రక్తం.. ఒకరి ప్రాణం" నినాదంతో నిర్వహణస్ఫూర్తి నినాదమన్నారు. "మీరు చేసే ఒక్క రక్తదానం.. ఒక ప్రాణానికి పునర్జన్మ""మన బలం.. మన కలం.. మన రక్తం, ఒకరి ప్రాణం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే- ఐజేయు) జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్, జిల్లా ముఖ్య నేతలు పాల్గొంటున్నారు. ఈ నెల 22న పట్టణంలోని స్థానిక ఐబీ ప్రాంగణంలో ఈ శిబిరం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, రక్తదాన ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. యువత, జర్నలిస్టులు భాగస్వాములు కావాలని, సంపూర్ణ ఆరోగ్యవంతులైన యువత, పాత్రికేయ మిత్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావచ్చని వివరించారు. బండారు యాదగిరి జన్మదిన సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. రక్తదానం చేయదలచిన వారు సకాలంలో హాజరై ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.



ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు..!



జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు, , సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ :

ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వకుండా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్, ఎం. సంపత్‌రావు, జిల్లా రెవెన్యూ అధికారి రవి కుమార్ లతో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులను స్వీకరించారు. ప్రజావాణిలో



మొత్తం 30 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 08, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించినవి 05, పింఛన్లకు సంబంధించినవి 04, ఉద్యోగాలకు సంబంధించి 06, ఇతర శాఖలకు సంబంధించినవి 07 ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా, ప్రజలకు జవాబుదారీ తనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలి

పంట నష్ట పరిహారం చెక్కుల పంపిణీ

తాండూర్ సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ :

మండల పరిధిలోని సంగం కళాని గ్రామంలో గత ఏడాది అకాల వర్షాల కారణంగా రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాల్లో పంట నష్ట పోవడం జరిగింది. రైతుల ధర్నాతో నష్టపరిహారాన్ని ఇప్పిస్తామని విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇవ్వడంతో ఈరోజు 57 మంది రైతులకు సుమారు రూ. 14 లక్షలు చిట్టినాడు సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో పంట నష్టపరిహార చెక్కులను చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి రైతులకు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు.






జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్

వార్త దీపిక న్యూస్ :

నీటి పారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ ట్రాన్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కల సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి



తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. అయితే విడుదలైన నిధుల్లో సింహభాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు అందించకపోవడం పట్ల ఒకింత చేరకపోవడం ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సవీజిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచియాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది

TGTEL/26/A5513
వార్త దీపిక

నూతనంగా ఎన్నికైన పిఎసిఎస్ చైర్మన్లు

తాండూర్, సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ :

వ్యవసాయ పరపతి సహకార సంఘాల సభ్యులు నూతనంగా ఎన్నుకోబడ్డారు. తాండూర్ పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, నావన్గి బషీరాబాద్ పిఎసిఎస్ చైర్మన్ కరుణ అజయప్రసాద్, బషీరాబాద్ ఎఎంసి చైర్మన్ శంకరప్ప, యాలాల్ పిఎసిఎస్ చైర్మన్ అనిల్ కుమార్, వైస్ చైర్మన్ లకు, డైరెక్టర్లకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్లు వైస్ చైర్మన్లు డైరెక్టర్లు ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి తమకు అందించిన ప్రోత్సాహానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా సమన్వయంతో పనిచేస్తామని ఎమ్మెల్యేకు సూచించారు.



భూ పత్రాల అక్రమాలపై సమగ్ర విచారణకు డిమాండ్

సంగారెడ్డి, సెప్టెంబర్ 21: వార్తా దీపిక న్యూస్:

అన్నారం గ్రామంలోని వివాదాస్పద భూమికి సంబంధించిన పత్రాల నకిలీ తయారీ, తారుమారు, మోసపూరిత వినియోగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన శ్రీనివాస్ నాయుడు సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదుపై చర్యలను కూడా వెల్లడించాలని కోరారు. వివాదాస్పద భూమికి సంబంధించిన హెచ్ఎండిఏ దస్త్రం చెల్లుబాటు, మూలాధారం, వినియోగ తీరుపై అనుమానాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. తహసీల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలతో పాటు ఇతర శాఖల నుంచి సేకరించిన పత్రాలు, అధికారిక సమాచారాన్ని ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి రికార్డుల్లో భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు నమోదై ఉండగా, ఉప రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డుల్లో ఆ వివరాలు కనిపించకపోవడంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అసలు రికార్డులతో పత్రాలను సరిపోల్చి వాస్తవాలను నిర్ధారించాలని, పత్రాలు నకిలీవని లేదా మోసపూరితంగా వినియోగించినట్లు తేలితే తయారీ, సమర్పణ, వినియోగంలో భాగస్వాములైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు నిర్ధారణ అయితే రికార్డులను సరిచేసి, భవిష్యత్తులో అక్రమ రిజిస్ట్రేషన్లు, బదలాయింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.



సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ వికాస్ కాలే బర్త్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి.

సంగారెడ్డి సెప్టెంబర్ 21: వార్తా దీపిక న్యూస్:

సంగారెడ్డి పట్టణంలోని సిటీ హాస్పిటల్ అధినేత రాజు ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వికాస్ కాలే గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, స్నేహితులు, బంధువులు పాల్గొని డాక్టర్ వికాస్ కాలేకు పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ మాట్లాడిన రాజు, "డాక్టర్ వికాస్ కాలే గారు రోగులకు అందిస్తున్న సేవలు అభినందనీయం" అని అన్నారు. డాక్టర్ వికాస్ కాలే సంగారెడ్డిలో ప్రముఖ ఆర్థోపెడిషియన్‌గా సేవలందిస్తున్నారు.





ప్రజా సమస్యల పరిష్కారామే ప్రజావాణి

సంగారెడ్డి, సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ :

జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికై జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ, వారితో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విన్నారు. సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్య జాప్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో తమ సమస్యకు పరిష్కారం లభించని పక్షంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వారి సమస్యలకు చట్టపరమైన పరిష్కారం అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు.



సర్వే కాలనీలో మాజీ కౌన్సిలర్ మురళి పూజలు నిర్వహించారు

సంగారెడ్డి సెప్టెంబర్ 21: వార్తా దీపిక న్యూస్ :

సంగారెడ్డి పట్టణంలోని 33వ వార్డు సర్వే కాలనీలో ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో మాజీ కౌన్సిలర్ మురళి, జి.వి. శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథునికి పూజలు చేసి, భక్తులతో కలిసి వినాయక ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు యాదగౌడ్, దీపక్, మోహన్, శంకర్, శరత్ తో పాటు కాలనీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ఘనంగా భద్రకాళి కార్ వాష్ సెంటర్ ప్రారంభం

వార్త దీపిక న్యూస్ :

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో భారత్ పెట్రోల్ బంక్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన భద్రకాళి కార్ వాష్ సెంటర్ను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్ వాష్ సెంటర్ యజమాని కొలిపాక సాయికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఏర్పాటు చేసిన కార్ వాష్ సెంటర్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం కార్ వాష్ సెంటర్ నిర్వాహకులు సాయి అతిథులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంజలి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్ యూనియన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

వార్త దీపిక న్యూస్ :

కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలం కొండాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త రంగనవేణి రవీందర్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా రవీందర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్యాల రాజాగౌడ్ పరామర్శించి, కుటుంబానికి బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సుంకే రాజగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గమ్మ అంజయ్య గౌడ్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గుండ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శంకర్ గౌడ్, ఆసిఫ్‌నగర్ గ్రామ అధ్యక్షుడు ఓరుగంటి చంద్రయ్య, సీనియర్ నాయకులు కోడూరు శ్రీనివాస్ గౌడ్, దావా ప్రభాకర్, పెంట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీమంత కానుక

తాండూర్, సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ పెద్దెముల్ మండల్ దారుణీ వాగు గిరిజన తాండ గ్రామంలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు చీర సారేలతో గడపగడపకు వెళ్లి ఘనంగా శ్రీమంత కార్యక్రమం నిర్వహించినట్లు కంజర్ల విజయలక్ష్మి తెలిపారు.



తాండూర్ చూట్టు రాజకీయం

తాండూర్, సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ :

గత రెండు రోజుల నుండి తాండూర్ నియోజకవర్గ పాలకవర్గం, ప్రతిపక్ష వర్గము మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది, తాండూరు శాసనసభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పై విమర్శలు గుర్పించారు. ఫామ్ హౌస్ వ్యవహారాల గురించి ఒకరు మాట్లాడుతుంటే భూకబ్జాల గురించి ఇంకొకరు మాట్లాడుతున్నారు. అదేవిధంగా కౌన్సిలర్లు పాలకవర్గానికి విమర్శలను పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి సాధించండి తిరిగి అనడం, ఈ కథ రెండు రోజుల నుండి తాండూర్ నియోజకవర్గంలో రాజకీయ చిచ్చు కొనసాగుతూ ఉంది. నీవంటే నీవు అన్నట్టుగా ఒకరిపై ఒకరు బురద జల్లుకునే ప్రయత్నం చేస్తా ఉన్నారు. జరగబోయే అభివృద్ధికి అంత మంచిది కాదని ఉద్దేశం ప్రజల నుంచి వెల్లులిస్తున్నది.కావున ఎలక్షన్ల సమయంలో రాజకీయంగా మాట్లాడుకోవచ్చు కానీ ఇప్పుడు అభివృద్ధి పైన దృష్టి సారించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటే బాగుంటుందని మేధావులు సలహా ఇచ్చారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

సంగారెడ్డి, సెప్టెంబర్ 21, వార్త దీపిక న్యూస్ :

12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కు సంబంధించిన జిల్లా స్థాయి ఎంపికలు, టోర్నమెంట్ ఈరోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో విజయవంతంగా నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26, 27న జె.ఎన్. స్టేడియం, హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆఖిలేష్ రెడ్డి, డివైఎస్ వో హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపికైన అథ్లెట్లకు టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథి లిశ్రీ ఆఖిలేష్ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్, జిల్లా అధ్యక్షులు సోహైల్ అలీ, మాజీ కౌన్సిలర్ బంగారు, వెండి, కాంస్య పతకాలను అందజేశారు. ఈ టోర్నమెంట్ విజయవంతానికి సజావుగా జిల్లా జట్టు ఎంపికకు సహకరించిన 15 మంది పిడిలు పిఇటిలకు, అలాగే రిటైర్డ్ పిడిలు శర్ఫోద్దిన్ ఆసిఫ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984